క్లుప్తంగా

పోలింగ్ కేంద్రాల్లో వసతులు కల్పించాలి



మాట్లాడుతున్న ఎంపీడీవో ప్రభు

ఇబ్రహీంపట్నం: గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌ల్లో వసతులు కల్పించాలని ఎంపీడీవో ప్రభు కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎంలతో సమావేశం నిర్వహించారు. ప్రతీ పోలింగ్‌బూత్‌లో విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు, వాష్‌రూంలు, నీటి వసతి ఉండే విధంగా చూడాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎంలు పాల్గొన్నారు.

మహిళా సాధికారతతోనే అభివృద్ధి



ప్రతిజ్ఞ చేస్తున్న మహిళలు, విద్యార్థులు

జగిత్యాల: మహిళా సాధికారతతోనే వారి అభివృద్ధి జరుగుతుందని మహిళా సాధికారత జిల్లా కో–ఆర్డినేటర్ అశ్విని అన్నారు. మంగళవారం పట్టణంతో పాటు, మండలంలోని హస్నాబాద్‌లో మహిళలు, విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మహిళల హక్కుల గురించి తెలుసుకోవాలన్నారు. బాల్య వివాహాల వల్ల వచ్చే నష్టాలపై వివరించారు. ముఖ్యంగా చిన్నారులు పోక్సోచట్టం గురించి తెలుసుకోవాలని, సెల్‌ఫోన్లు వాడవద్దని సూచించారు. కార్యక్రమంలో కృష్ణతేజ, గౌతమి పాల్గొన్నారు.

నర్సరీల్లో పనులు వేగవంతం చేయాలి



మాట్లాడుతున్న ఏపీడీ శివాజీ

ఇబ్రహీంపట్నం: నర్సరీల్లో మొక్కలు పెంచేందుకు పనులు వేగవంతం చేయాలని ఏపీడీ బాలే శివాజీ కోరారు. మండలంలోని తిమ్మాపూర్, యామాపూర్, వేములకుర్తి గ్రామాల్లో మంగళవారం నర్సరీలను పరిశీలించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు.నర్సరీల్లో మొక్కలు పెంచేందుకు ఎర్రమట్టి, నల్ల మట్టి, పేడ ఎరువు, ప్లాస్టిక్ సంచులను సిద్ధం చేయాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభు, ఎంపీవో కృపాకర్, ఇన్‌చార్జి ఏపీవో వినోద్, టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

పేదల కోసమే ఉచిత వైద్య శిబిరాలు



షుగర్ పరీక్షలు చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

మెట్‌పల్లి: పేదల కోసమే లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు అధ్యక్షుడు దొంతుల అంజనేయులు అన్నారు. పట్టణంలోని గాజులపేటలో మంగళవారం షుగర్ వ్యాధి నిర్ధారణ శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు వంద మందికి పరీక్షలు చేశారు. ప్రతి ఏటా నవంబర్‌లో స్థానికంగా అన్ని వార్డుల్లో ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఇల్లెందుల శ్రీధర్, తిరుమలాచారి, విజయ్‌కుమార్, సురేందర్ తదితరులున్నారు.

రాష్ట్ర స్థాయి పాటల పోటీలకు ఎంపిక

మెట్‌పల్లిరూరల్: మెట్‌పల్లి మండలం వెల్లుల జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన చొప్పరి నవనీత అనే 10 వ తరగతి విద్యార్థిని రాష్ట్ర స్థాయి పాటల పోటీలకు ఎంపికైంది. కళా ఉత్సవ్‌లో భాగంగా జరిగిన పాటల పోటీలో జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచి ఈనెల 16న హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పాటల పోటీల్లో పాల్గొననున్నట్లు ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా నవనీతను పలువురు అభినందించారు.

కేసీఆర్‌తోనే సంక్షేమ పథకాలు సాధ్యం

- జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్
- జిల్లాకేంద్రంతోపాటు సారంగాపూర్, రాయికల్‌లో ఇంటింటా ప్రచారం



సారంగాపూర్‌లో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల/రాయికల్/సారంగాపూర్/జగిత్యాల జోన్: సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి, సంక్షేమ పథకాలు సాధ్యమని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. జిల్లాకేంద్రంలోని పలువార్డుల్లో ఇంటింటా ప్రచారం చేశారు. వైద్యుడిగా కంటి చూపునిచ్చానని, ఎమ్మెల్యేగా పేదలకు ఇళ్లు తెచ్చానని వెల్లడించారు. మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని వెల్లడించారు. మినీట్యాంక్‌బండ్, ఓపెన్‌జిమ్, ఆలయాలకు నిధులు, చాకలి అయిలమ్మ విగ్రహం వంటివి పూర్తి చేశామన్నారు. సంజయ్‌కి మద్దతుగా ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు యూనిస్ ప్రచారం చేశారు.

మరోసారి ఆశీర్వదించండి

సారంగాపూర్ మండల కేంద్రంతోపాటు పోతారం, బట్టపెల్లి, మ్యాడారంతండా, భీంరెడ్డి గూడెం, రేచపెల్లి, లచ్చానాయక్‌తండాల్లో మాజీ మంత్రి రాజేశంగౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రచారం చేశారు. గర్భిణులు, బాలింతలకు న్యూట్రిషన్ కిట్లు, కేసీఆర్ కిట్లు, ఆడబిడ్డల పెళ్లికి సహాయం, పింఛన్లు వంటివి అమలు చేస్తున్న బీఆర్‌ఎస్‌ను ఆదరించాలని కోరారు. కేసీఆర్ మరోసారి సీఎం అవుతారని, పింఛన్ రూ.5వేలకు పెంచుతారని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రచారాలను నమ్మి మోసపోవద్దన్నారు.

సంజయ్‌కి మద్దతుగా జెడ్పీ చైర్‌పర్సన్ ప్రచారం

సంజయ్‌కుమార్‌కు మద్దతుగా జెడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత జగిత్యాల రూరల్ మండలం పోలాసలో ప్రచారం చేశారు. 40 ఏళ్లలో చేయని అభివృద్ధిని తాను ఐదేళ్లలో చేశానని వెల్లడించారు. ఎంపీపీ రాజేంద్రప్రసాద్, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

సంజయ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో రెండోసారి గెలిపించాలని రాయికల్‌తోపాటు వివిధ గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు, వైస్ చైర్మన్ రమాదేవి, ఎంపీపీ లావుడ్య సంధ్యారాణి, పార్టీ మండల అధ్యక్షుడు కోల శ్రీనివాస్ పాల్గొన్నారు. ముందుగా మండలంలోని ఇటిక్యాలకు చెందిన యువకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. పట్టణంలో షార్ట్‌సర్క్యూట్‌తో కాలిపోయిన కిరాణం దుకాణాన్ని సందర్శించారు. బాధితుడిని ఆదుకుంటామన్నారు. కుమ్మరిపల్లిలో అనారోగ్యంతో చనిపోయిన దువ్వాక గంగరాజం కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట రాయికల్ ఎంపీపీ లావుడ్య సంధ్యారాణి, జెడ్పీటీసీ జాదవ్ అశ్విని, శ్రీనివాస్‌గౌడ్, చింతలపల్లి స్వప్న, దొంతి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



సంజయ్ తరఫున మహిళలను ఓటు అభ్యర్థిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత

టూరిస్టులను నమ్మి మోసపోవద్దు

- కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు
- గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం





ప్రచారంలో మాట్లాడుతున్న సంజయ్, పక్కన ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, ప్రచారంలో తల్లి సరోజ

కోరుట్లరూరల్/మల్లాపూర్/మెట్‌పల్లి: కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు టూరిస్టు నాయకులని, వాళ్ల మాటలు నమ్మి మోసపోవద్దని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. కోరుట్ల మండలం మాదాపూర్, పైడిమడుగు, జోగిన్‌పెల్లి, చిన్నమెట్‌పల్లి, మోహన్‌రావుపేట, మల్లాపూర్‌లో పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్‌తో కలిసి మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని, ఇప్పుడు సేవ చేసేందుకు తన కుమారుడు వచ్చాడని, అతడిని ఆశీర్వదించాలని కోరారు. సంజయ్ మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకొచ్చినప్పటినుంచే రాష్ట్రం అభివృద్ధి చెందిందన్నారు. రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావు, జెడ్పీటీసీ దారిశెట్టి లావణ్య, ఎంపీపీ తోట నారాయణ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, సర్పంచులు దమ్మ భీమారెడ్డి, దుంపాల రాజనర్సయ్య, సరికెట్ల మల్లారెడ్డి, ఎంపీటీసీలు, పాక్స్ చైర్మన్లు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌నే గెలిపించాలి

మల్లాపూర్:రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి బీఆర్‌ఎస్‌నే మళ్లీ గెలిపించాలని జెడ్పీటీసీ, పార్టీ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్ అన్నారు. మండలంలోని చిట్టాపూర్‌లో సంజయ్‌కి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. వైస్ ఎంపీపీ గౌరు నాగేష్, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు దేవ మల్లయ్య, మండల అధ్యక్షుడు కొమ్ముల జీవన్‌రెడ్డి, గ్రామ అధ్యక్షుడు నూతుల లక్ష్మీనారాయణ, పాక్స్ చైర్మన్ నేరేళ్ల మోహన్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ఇంటింటా ప్రచారం..

సంజయ్ మేనల్లుడు రిత్విక్‌బాబు చిట్టాపూర్‌లో ప్రచారం నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ సంజయ్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

బీఆర్‌ఎస్‌కు అండగా నిలవాలి

మెట్‌పల్లి: అభివృద్ధి కోసం ప్రజలు ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు అండగా నిలవాలని ఆ పార్టీ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్ తల్లి సరోజ కోరారు. పట్టణంలోని 14వార్డులో మంగళవారం ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేగా విద్యాసాగర్‌రావు నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని, మరింత అభివృద్ధి కోసం ఈసారి తన కుమారుడిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత, నాయకులు ఉన్నారు.

కార్మిక వ్యతిరేక పార్టీలను ఓడించాలి

కోరుట్ల: కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలను ఓడించాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజ్ అన్నారు. తెలంగాణ బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో మాట్లాడారు. తొమ్మిదిన్నరేళ్లుగా దేశంలోని ఉద్యోగులు, కార్మికుల హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయన్నారు. కార్మిక చట్టాలను లేబర్ కోడ్‌లుగా మారుస్తూ పార్లమెంట్‌లో చట్టం చేసిందన్నారు. కనీస వేతనాలు లేకుండా 12 గంటల పని ఒత్తిడి పెడుతోందన్నారు. కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయడం లేదన్నారు. బీడీ కార్మికులకు ఈఎస్ఐ ఆస్పత్రి లేదన్నారు. ఉపకార వేతనాలు అందడం లేదన్నారు. విలాస్, సమ్మయ్య, ముక్రం, అనసూయ ఉన్నారు.

కంటికి రెప్పలా కాపాడుకుంటాం

- ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



రంగపేటలో ప్రచారం చేస్తున్న జీవన్‌రెడ్డి

సారంగాపూర్/రాయికల్: అధికారంలోకొస్తే అన్నివర్గాలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి తెలిపారు. సారంగాపూర్ మండలం నాగునూర్, లచ్చక్కపేట, రంగపేటలో ప్రచారం చేశారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కోరారు. సర్పంచ్ దమ్మ గంగు, ఎంపీటీసీ మాలెపు విమల, ఉపసర్పంచ్ రామడుగు రవి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అన్నివర్గాల సంక్షేమం

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందుతాయని జీవన్‌రెడ్డి అన్నారు. రాయికల్ మండలం బోర్నపల్లి, చింతలూరు, ఆల్యానాయక్‌తండా, మంక్యానాయక్‌తండా, ఒడ్డెలింగాపూర్‌లో ప్రచారం చేశారు. బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోపి రాజిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్‌రావు పాల్గొన్నారు. ముందుగా బోర్నపల్లిలోని రామాలయంలో పూజలు చేశారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారి

బుగ్గారం: మండలంలోని మద్దునూర్, సిరికొండ, చిన్నాపూర్ బుగ్గారం గ్రామాల్లో మంగళవారం సహకార శాఖ దత్తత అధికారి రాము కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 17 శాతం తేమతో ధాన్యాన్ని కేంద్రానికి తీసుకురావాలని కోరారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. కార్యక్రమంలో ఏఈవో శ్రీనివాస్, పీఏసీఎస్ సీఈవో రాజేశ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో గ్రంథాలయం ఏర్పాటు



గ్రంథాలయాన్ని ప్రారంభిస్తున్న ఎంఈవో

ధర్మపురి: మండలంలోని కమలాపూర్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో హైదరాబాద్‌కు చెందిన రేణుక దయానందరెడ్డి, వసంత టూల్స్ వారు సహకారంతో ఏర్పాటు చేసిన గ్రంథాలయంను మంగళవారం ఎంఈవో బత్తుల భూమయ్య ప్రారంభించారు. పాఠశాల ఉపాధ్యాయుడు గొల్లపెల్లి గణేశ్ విజ్ఞప్తి మేరకు విద్యార్థుల కోసం రూ.11 వేల విలువ గల బీరువా, విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు అందజేశారు. ర్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం కొలిచాల శ్రీనివాస్, హెచ్ఎం ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ధాన్యం శుద్ధి కష్టాలు..



మల్యాల: కొనుగోలు కేంద్రాలు ధాన్యపు రాశులతో కుప్పలతో కళకళలాడుతున్నాయి. కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యంను యంత్రాలతో శుద్ధి చేసేందుకు అష్టకష్టాలు పడుతున్నారు. యంత్రాల కొరతతో అద్దె యంత్రాలతో శుద్ధి చేస్తున్నారు. తూకంలో సంచి బరువు 600 గ్రాములతో కలిపి 40.60 కిలోలు తూకం వేయాల్సి ఉండగా, సంచి బరువుకు కిలో అదనంగా తూకం వేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కమ్మునూర్ చెక్‌పోస్ట్ వద్ద మద్యం పట్టివేత

సారంగాపూర్: బీర్‌పూర్ మండలం కమ్మునూర్ చెక్‌పోస్ట్ వద్ద ఎన్నికల ప్రత్యేక తనిఖీ అధికారులు మంగళవారం మద్యం స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. జన్నారం మండలం కలమడుగు గ్రామానికి చెందిన సంగ అంజిత్ అనే వ్యక్తి ఆటోలో అనుమతి లేకుండా మొత్తం 24 బీర్లు తీసుకువస్తుండగా వాటిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు.

మండలంలో ఆదిశ్రీనివాస్ ప్రచారం



మహిళలను ఓటు అభ్యర్థిస్తున్న ఆది శ్రీనివాస్

మేడిపల్లి: మండలంలోని దమ్మన్నపేట, కట్లకుంట, వల్లంపల్లి, మాచాపూర్, గ్రామాల్లో వేములవాడ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్ ఇంటింటా ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ స్కీంల గురించి వివరించారు. మాచాపూర్‌లో ముదిరాజ్ సంఘం, వల్లంపల్లిలో మున్నూరు కాపు సంఘం నాయకులు ఆది శ్రీనివాస్‌కు మద్దతు ప్రకటించారు. పోరుమల్లలో ఈగల్ యూత్ సభ్యులు, వల్లంపల్లి మాజీ సర్పంచ్ గౌరీ దశరథం, కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

విజయ్ మరణం తీరని లోటు

కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జంగంపల్లి విజయ్ అకాల మరణం పార్టీకి తీరనిలోటని ఆదిశ్రీనివాస్ అన్నారు. ఉదయం ఆది శ్రీనివాస్‌తో కలిసి ప్రచారంలో పాల్గొన్న విజయ్ వ్యవసాయ పనులు చూసుకుని వస్తానని వెళ్లి గుండెపోటుతో మృతి చెందడం కలిచివేసిందన్నారు. విజయ్ మృతికి మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, జీవన్‌రెడ్డి, కొమొరెడ్డి ఆజాద్, కరం, వికాస్ రావు, చల్మెడ, తుల ఉమ, గోలి మోహన్ తదితరులు సంతాపం ప్రకటించారు.

సొసైటీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి



జెండావందనం చేస్తున్న సీఈవో భూమేశ్

మల్లాపూర్ : ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మల్లాపూర్ సహకార సంఘం సీఈవో పాదం భూమేశ్ అన్నారు. సహకార వారోత్సవాలను పురస్కరించుకుని మంగళవారం మల్లాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో జెండాను ఆవిష్కరించారు. సహకార సంఘాల ద్వారా రైతులకు విత్తనాలు, ఎరువులు పంపిణీ చేస్తున్నామని, పంట రుణాలను అందిస్తున్నామన్నారు. సహకార వారోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సహకార సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఆర్థిక వ్యవస్థలో సహకార రంగం కీలకపాత్ర

జగిత్యాల: ఆర్థిక వ్యవస్థలో సహకార రంగం కీలక పాత్ర పోషిస్తుందని గాయత్రి బ్యాంక్ సీఈవో వనమాల శ్రీనివాస్ అన్నారు. జిల్లా కేంద్రంలోని గాయత్రి సహకార అర్బన్ బ్యాంక్‌లో మంగళవారం 70వ అఖిల భారత సహకార వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాయత్రి బ్యాంక్ సీఈవో వనమాల శ్రీనివాస్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2000 సంవత్సరంలో సహకార జర్మన్ బ్యాంక్‌గా ప్రారంభించిన గాయత్రి బ్యాంక్ 23 ఏళ్లలో మల్టీస్టేట్ బ్యాంక్‌గా రూపొంది రూ. 2320 కోట్ల వ్యాపారం సాధించిందన్నారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందించిన ఘనత గాయత్రి బ్యాంక్‌కు దక్కిందన్నారు. కార్యక్రమంలో జనరల్ మేనేజర్ శ్రీలత, ప్రసాద్‌రావు పాల్గొన్నారు.

'మంద కృష్ణమాదిగపై మాలల వ్యాఖ్యలు సరికాదు'

సారంగాపూర్: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగపై మాల మహానాడు నాయకులు చేసిన వ్యాఖ్యలను తక్షణమే ఉపసంహరించుకోవాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ జిల్లా కో కన్వీనర్ బెజ్జంకి సతీష్ మాదిగ అన్నారు. మంగళవారం సారంగాపూర్‌లో మాట్లాడారు. మంద కృష్ణ మాదిగ 29 ఏళ్లుగా మాదిగ, మాదిగ ఉపకులాల కోసం సామాజిక ఉద్యమం చేస్తున్నారన్నారు. మొన్న ప్రధాని మోదీ ఏబీసీడీ వర్గీకరణపై ఇచ్చిన హామీని దృష్టిలో పెట్టుకుని మంద కృష్ణమాదిగపై మాల మహానాడు నాయకులు చేసిన వ్యాఖ్యలు సరికావన్నారు. వీటిని వెనక్కి తీసుకోవాలని ఆయన కోరారు. బీఆర్‌ఎస్‌లో ఎస్సీలకు పూర్తిగా అన్యాయం జరిగిందని, దీనిపై మాత్రం ఎవరూ మాట్లాడకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఏబీసీడీ వర్గీకరణతో ఎస్సీ, ఎస్సీ ఉపకులాల అన్నింటికి సమన్యాయం జరుగుతుందన్నారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

నియామకం

మెట్‌పల్లి: మిర్యాలగూడ నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా మెట్‌పల్లికి చెందిన ఎండీ ఆవేజ్ నియమితులయ్యారు. ఎంతో నమ్మకంతో పార్టీ తనకు ఈ బాధ్యతలు అప్పగించిందని, మిర్యాలగూడలో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపునకు కృషి చేస్తానని ఆవేజ్ పేర్కొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం



ఉపాధ్యాయులుగా కథలాపూర్ విద్యార్థులు

జగిత్యాల/జగిత్యాల జోన్/ కోరుట్ల, కోరుట్ల రూరల్/ కథలాపూర్ /వెల్గటూర్/ రాయికల్/ ఇబ్రహీం పట్నం/మల్లాపూర్/మల్యాల: బాలల దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు సంస్కృతీ సంప్రదాయాలు వెల్లివిరిసిలా వివిధ వేషధారణలతో ఆకట్టుకున్నారు. పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులతో కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులు, విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు.



లక్ష్మీపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో వివిధ వేషధారణలతో చిన్నారులు



ఇటిక్యాల అంగన్‌వాడీ కేంద్రంలో..



మల్యాలలో ఉపాధ్యాయులుగా చిన్నారులు



రాయికల్ లో వివిధ వేషధారణలో చిన్నారులు



కుస్తాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులుగా చిన్నారులు



జగిత్యాలలో చిన్నారులు నృత్యం